క్లుప్తంగా

రాజపూడిలో గడ్డివామి దగ్ధం

జగ్గంపేట: మండలంలోని రాజపూడిలో బుధవారం రైతు ఇస్రపు వీరబాబుకు చెందిన గడ్డివామి దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు నిర్లక్ష్యంగా కాల్చిన సిగరెట్ పీక పారవేయడంతో గడ్డివాముకు నిప్పు అంటుకుని సుమారు ఎకరం పొలంలోని గడ్డి దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ. 10 వేలు ఆస్తినష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు తెలిపారు.

స్థల వివాదంపై విచారణ

తుని రూరల్: మండలంలోని కేఓ మల్లవరంలో అంగన్‌వాడీ కేంద్రం స్థలాన్ని పరిరక్షించాలని కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుపై బుధవారం ఐసీడీఎస్ సీడీపీఓ కె.శ్రీలత విచారణ నిర్వహించారు. గ్రామ వీఆర్వో, కార్యదర్శులతో కలసి ఆమె విచారణ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, ఆ కేంద్రానికి చెందిన వ్యక్తిగత మరుగుదొడ్ల మధ్య ఉన్న స్థలం తమకు చెందుతుందని ఓ సామాజిక వర్గంవారు రక్షణ ఏర్పాట్లు చేశారు. దీనిపై గత నెలలో గ్రామ సర్పంచ్ డొంక సత్యవతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారుల సూచనలతో విచారణ నిర్వహించినట్లు సీడీపీఓ తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



అమ్మాజీపేటలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

తుని రూరల్: ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఆరేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అమ్మాజీపేట-1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఐసీడీఎస్ సీడీపీఓ కె.శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యకు అర్హత సాధించిన చిన్నారులకు పట్టాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించేందుకు కోడళ్లకు అత్తలు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. అలా సహకరించిన ఉత్తమ అత్తగా టి.అపర్ణను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఏసీడీపీఓ ఎం.నిహారిక, సూపర్‌వైజర్ సరస్వతీ, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవిమణిరాజ కుమారి, ఎం.లక్ష్మీబాయి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

తుని: మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు రోటరీ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి అన్నారు. బుధవారం తునిలో రోటరీక్లబ్ సమకూర్చిన నీటి తొట్టెలు, మట్టి పాత్రలను రూపాదేవి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ తుని శాఖ అధ్యక్షుడు సీహెచ్ మంగరాజు మాట్లాడుతూ సిమెంట్‌తో తయారు చేసిన 37 నీటి తొట్టెలను పట్టణంలోని వార్డుల్లో పెడుతున్నామన్నారు. వీటితో పాటు పక్షుల కోసం మట్టి పాత్రలను ప్రజలకు అందజేశారు. మూగ జీవాల కోసం చేస్తున్న చిరు ప్రయత్నానికి ప్రజలు సహకరించాలని కోరారు. సిమెంట్ తొట్టెల్లో మంచి నీటిని నింపడానికి పలువురు దాతలు ముందుకు వచ్చారన్నారు. రోటరీక్లబ్ కార్యదర్శి ఎస్.వీర్రాజు, కోశాధికారి కిశోర్ రెడ్డి, డీవీ రాజు, గణేష్, దాసరి బాబ్జి, టి.నాగిరెడ్డి, డి.సత్యసాయి, వివేకానంద, ప్రసన్నకుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కుండపోత వాన

తొండంగి: మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉష్ణోగ్రత, ఉక్కపోత అధికంగా ఉండటంతో ప్రజలు అవస్థలు పడ్డారు. రాత్రికి దట్టమైన మబ్బులు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాగా పలు చోట్ల ఈదుర గాలులు ప్రభావానికి ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. కాగా ప్రస్తుతం రబీ వరిపంట కోత పనులు జరుగుతున్న తరుణంలో కల్లాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా పగలు ఎండలు, రాత్రి సమయాల్లో వర్షాలు కురుస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాల కారణంగా మామిడి తోటలకు నష్టం కలుగుతుందని రైతులు వాపోయారు.

కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్

శంఖవరం: స్థానిక ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పులదండ వేసిన సంగతి తెలిసిందే. దీంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ పికెటింగ్ బుధవారం కూడా కొనసాగింది. రెండు రోజులుగా దళిత నేతలు స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్నారు. నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు మాట్లాడుతూ ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. దర్యాప్తు పూర్తి చేసిన వెంటనే నిందితులను అరెస్టు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ సూర్య అప్పారావు, ఎస్సై హరిబాబు పాల్గొన్నారు.

వ్యర్థం.. అనర్థం

- అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ
- రోడ్లపై పేరుకుపోయిన చెత్త
- పూడుకుపోయిన డ్రైన్లు
- అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు

ఏలేశ్వరం: పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది ఏలేశ్వరం నగర పంచాయతీ పరిస్థితి. పట్టణంలో అధ్వానంగా ఉన్న పారిశుధ్యంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై చెత్త పేరుకుపోవడం స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. డ్రైన్లలో మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో నిత్యం ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పన్నుల వసూళ్లపై పెడుతున్న దృష్టి పారిశుధ్యం మెరుగు పరచడంపై చూపడం లేదని ఆరోపిస్తున్నారు. చెత్తతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉండడంతో రోగాల పాలవుతున్నారు. నగర పంచాయతీ చాలీచాలని పారిశుధ్య సిబ్బంది ఉండడంతో సమస్యగా మారింది. పట్టణంలో సుమారు 50 వేలకు పైగా జనాభా ఉండగా 20 వార్డులు ఉన్నాయి. వీటికి తగిన పారిశుధ్య సిబ్బంది లేరు. నగర పంచాయతీ 60 మంది పారిశుధ్య సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 24 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఉన్న సిబ్బంది పని భారంగా ఎక్కువగా ఉంది.

సమస్యల వలయం

పట్టణంలో పారిశుధ్యంతో పాటు వీధి దీపాలు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. కొన్ని చోట్ల లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఉన్న చోట పగలు వెలుగుతున్నాయి. దీంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. తాగునీటి కుళాయిలకు టాప్‌లు లేకపోవడంతో తాగునీరు వృథా పోతోంది. దీంతో పాటు చాలాచోట్ల కుళాయి నిర్వహణ సరిగా లేకపోవడంతో తాగునీరు నేలపాలవుతోంది. నగర పంచాయతీలో సమస్యలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కప్పలచెరువు వద్ద రహదారిపైకి వచ్చిన మురుగునీరు



జగనన్న కాలనీకి వెళ్లే దారిలో రహదారిపై పేరుకుపోయిన చెత్త



నిరుపయోగంగా మారిన సామూహిక మరుగుదొడ్డి

చెత్తను తొలగించాలి



రహదారులపై ఉన్న చెత్తను తొలగించాలి. రోడ్లపై చెత్తపేరుకుపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

–పైల విజయ్‌కుమార్ ఏఎంసీ డైరెక్టర్ ఏలేశ్వరం

డ్రైన్ల శుభ్రం చేయాలి



డ్రైన్లల్లో మురుగు పేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోజుల తరబడి మురుగు నిల్వ ఉండిపోవడంతో దుర్గంధంతో దోమలతో అవస్థలు పడుతున్నాం. దీనిపై అధికారులు దృష్టి సారించాలి.

– కావలి శ్రీనివాసరావు, ఏలేశ్వరం

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

ఏలేశ్వరం: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, ఏలేశ్వరం మండలాలతో పాటు ఏలేశ్వరం నగర పంచాయతీ వైఎస్సార్ సీపీ కమిటీలను బుధవారం ప్రకటించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీల నియామకం జరిగింది.

ఏలేశ్వరం మండల కమిటీ

ఏలేశ్వరం మండల కమిటీ ఉపాధ్యక్షులుగా నానిశెట్టి లోవరాజు, శిడగం రాజు, ప్రధాన కార్యదర్శులుగా సఖిరెడ్డి రాహుల్‌గాంధీ, కొండపల్లి నాగవీరవెంకట సత్యనారాయణ, పలివెల రామచంద్రరావు, వీరంరెడ్డి శ్రీరామకృష్ణ, కార్యదర్శులుగా పసల ఏసుబాబు, గున్నం దుర్గాప్రసాద్, అల్లం ఆదినారాయణ, పట్టా సుబ్బారావు, గుల్లంపూడి గంగాధర్, సభ్యులుగా అడపా ఈశ్వరరావు, మక్కాకృష్ణ, బద్ది భవన్నారాయణ, కర్రిపోల రామాంజనేయులు, బందెల అంకాలబాబు, రుద్రాక్షాల బాలగణేష్, కోరుకొండశ్రీను, జంపా నాగేశ్వరరావు, అచ్చె సీతారామ్, షేక్‌బాబ్జీ, ములపర్తి జట్లయ్య, సేనాపతి సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు

ఏలేశ్వరం నగర పంచాయతీ..

నగర పంచాయతీ ఉపాధ్యక్షులుగా డేగల చంద్రమౌళి, పేకల జాన్, ప్రధాన కార్యదర్శులుగా గొడుగు నాగేంద్ర, సిరిపరపు రాజేష్, పైల విజయ్ కుమార్, కోరాడప్రసాద్, కార్యదర్శులుగా దత్తి రామకృష్ణ, రెడ్డిరాజా, బీశెట్టి రాజా, వాడపల్లి శ్రీను, ముద్రగడ వీరేంద్ర, సభ్యులుగా బత్తిన శ్రీను, డేగల గంగాధర్, చందక కిరణ్‌బాబు, బంగారు రాజు, పలివెల వీరబాబు, రేపాక నవీన్‌కుమార్, రౌతు శ్రీను, వాడపల్లి దుర్గా, పతివాడ జగదీశ్వరరావు, జువ్విన శివ, యర్రంశెట్టి సరోజి, పప్పల సింహాద్రిలను నిమమించారు.

ప్రత్తిపాడు మండల కమిటీ

ఉపాధ్యక్షులుగా కిలాడి బాబ్జీ, ఏలేటి శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డు వీరవెంకట సత్యనారాయణ, బర్రె రామకృష్ణ, కొండే వెంకటరమణ, ఇసుకపాటి సత్తిబాబు, కార్యదర్శులుగా కరణం చంద్రరావు, చెక్కపల్లి నాగేశ్వరరావు, దేవర విజయ్‌కుమార్, దారాశ్రీను, చింతపల్లి చంటి, సభ్యులుగా నూకలబంతి సత్తిబాబు, మానూరి జోగిరాజు, కోనశివ, అనపర్తి దుర్గాప్రసాద్, మురాల సత్తిగోవిందు, దేశిరెడ్డి నూకరాజు, బుర్రా కృష్ణ, సన పోలరాజు, ముర్ల కాశీబాబు, గౌతు గంగబాబు, తొర్రి రమణ, బోడబళ్ల సత్యానందం, దండు సూరిబాబులను నియమించారు.

శంఖవరం మండలం

ఉపాధ్యక్షులుగా రామిశెట్టి ఏసుబాబు, మేకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా బొబ్బిలి వెంకన్నబాబు, చల్ల గంగసత్యప్రసాద్, చొప్పా రాంబాబు, పిల్లా నాగేశ్వరరావు, కార్యదర్శులుగా సింగంపల్లి రాము, లొండా రమణ, నక్కా బాబ్జీ, గౌతు లక్ష్మణరావు, తోట రాంబాబు, సభ్యులుగా బోడపాటి వీరబాబు, మోర్త రాజు, అర్లి సూరిబాబు, కొమిరిశెట్టి సూరిబాబు, జలుమూరి శ్రీను, పల్ల నూకరాజు, గుమ్మడి సూరిబాబు, గుండురాజ్ చక్రం, బెండుకుర్తి రాంబాబు, గెద్దం లచ్చబాబు, సైపిరెడ్డి అప్పారావు, జెద్దం గణేష్, కొండి సతీష్, పలివెల కొండలరావులను నియమించారు.

రౌతులపూడి మండల కమిటీ:

ఉపాధ్యక్షులుగా సైపురెడ్డి వెంకటరమణ, నటారి అర్జమ్మ, ప్రధాన కార్యదర్శులుగా రాయి ప్రసాద్, కొల్లు పల్లయ్య, పసగడుగుల గంగరాజు, ఏ నాగరాజు, కార్యదర్శులుగా నాగరాజు, సుర్ల సత్యనారాయణ, కొంకిపూడి శామ్యూల్, మరివల చిట్టిబాబు, పడాల సత్యనారాయణ, సభ్యులుగా బండారు ఏసుబాబు, మేడపురెడ్డి భానుచంద్ర, ఉప్పాడ ప్రసాద్, వెంతు దాలయ్యదొర, చిట్రా గోవిందు, గొర్లె శ్రీను, యనుముల క్రాంతికుమార్, శిరంరెడ్డి రామస్వామి, కంకటాల వెంకట నాగేశ్వరరావు, బీమిరెడ్డి రామకృష్ణ, దిమ్మిలి ఆంజనేయులు, సుంకర రామచంద్రరావులను నియమించారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



సిరిపురంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ఏలేశ్వరం: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇళ్ల బాట పట్టారు. మండలంలోని సిరిపురంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ గంగాభవానీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని పెద్దిపాలెం–ఉత్తరకంచి రహదారి నిర్మాణ పనులను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఉత్తరకంచి నుంచి పెద్దిపాలెం వరకూ ఉన్న రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా రహదారి నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఎట్టకేలకు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్డి అమర్‌నాథ్, గైపూరి శ్రీను, రీసు సత్తిబాబు, దేవర రాజుబాబు, లొండ లోవరాజు, నాగులాపల్లి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ విజేత సామర్లకోట జట్టు

ప్రత్తిపాడు రూరల్: అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరిచుకుని మండలంలోని ధర్మవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 26 జట్లు పాల్గొన్నాయి. హోరా హోరీగా సాగిన పోటీల్లో సామర్లకోట జట్టు ప్రథమ స్థానాన్ని, ఏలేశ్వరం జట్టు ద్వితీయ స్థానాన్ని, ధర్మవరం జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ప్రథమ బహుమతిగా రూ.15 వేలు నగదు, షీల్డ్‌ను వైఎస్సార్ సీపీ నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, షీల్డ్‌ను గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, తృతీయ బహుమతి రూ.5 వేలు నగదును, షీల్డ్‌ను దళిత నేత ఊబా కృపావరం చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య, దడాల అప్పన్నబాబు, వెంటిపల్లి చంద్రశేఖర్, తోట భాస్కర్, రాపా గుర్రాజు, ఇంటి వీర్రాజు, అంబటి గణేష్, జువ్వల రవి, గుడాల కన్నా, బైరా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేత మురళీకృష్ణంరాజు

ముగిసిన క్రికెట్ టోర్నీ

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 100కు పైగా టీమ్స్ పాల్గొన్నాయి. ఆదిత్య యూనివర్సిటీ ఎంసీఏ ప్రథమ సంవత్సరం జట్టు మొదటిస్థానంలో నిలిచి రూ.25,000, రెండో స్థానంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సీఎస్ఈ తృతీయ సంవత్సరం టీమ్‌కు రూ. 15,000, మూడో స్థానంలో నిలిచిన ఆదిత్య యూనివర్సిటీ తృతీయ సంవత్సరం సివిల్ జట్టుకు రూ.10,000 నగదుతో పాటు మెమెంటోలు అందజేసినట్టు డిప్యూటీ ప్రో చాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ ఎస్.రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

జగ్గంపేట: మండలంలోని కాట్రావులపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈ పోటీలను కుడా చైర్మన్ తుమ్మల బాబు, జగ్గంపేట నియోజవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాసరావు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు ప్రారంభించారు. ఈ టోర్నీలో మొత్తం 40 టీములు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ. 55,555, ద్వితీయ బహుమతి రూ.33,333 నగదుతో పాటు మెమెంటోలు అందిస్తామన్నారు. మ్యాచ్‌ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రతి జట్టుకు ప్రోత్సాహక బహుమతిగా రూ.2 వేలు అందిస్తామని తెలిపారు. అనంతరం సీనియర్ క్రీడాకారులు, ముఖ్య అతిథులను శాలువా, పూలమాలతో సత్కరించి మొమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో కల్లేపల్లి రాజేష్ మిత్రబృందం, నిర్వాహకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శిగా శ్రీను

కోటనందూరు: వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శిగా కాకరాపల్లి గ్రామానికి చెందిన దేవారపు శ్రీను నియమితులయ్యారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా సిఫార్సుతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల కార్యదర్శిగా నియమితుడైన శ్రీను పార్టీ నేత లంక ప్రసాద్‌తో కలిసి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబులను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, వేముల రాజబాబు, కీర్తి బాబ్జీ, బాబూ సూరిబాబు, తోలెం విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ శ్రీనుకు మొక్క అందిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

దోషులను తక్షణమే అరెస్ట్ చేయాలి

శంఖవరం: అంబేడ్కర్ విగ్రహం మెడలో చెప్పుల దండ వేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత నాయకుడు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు సరమర్ల మదుబాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు చేపట్టిన దీక్ష శిబిరాన్ని బుధవారం వైఎస్సార్ సీపీ దళిత నాయకులు సందర్శించి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలన్నారు. దళితులు శాంతియుతంగా నిరసన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాయి శ్రీనువాస్, గంటా భాస్కర్, ముకే వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



శంఖవరంలో దళిత సంఘాల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

తుని: ప్రస్తుత వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుని అగ్నిమాపక కేంద్రం అధికారి కె.రాముడు సూచించారు. బుధవారం తుని ఆర్టీసీ కాంపెక్స్, రైల్వే స్టేషన్లలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. గ్యాస్, వర్క్ షాపులు, బహుళ అంతస్తులు భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగే నష్టం జరగకుండా తీసుకునే జాగ్రత్తలను వివరించారు. రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్, జీఆర్పీ సిబ్బందికి రాముడు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక సిబ్బంది సత్యనారాయణ, భాస్కరరాజు, రమణ, శ్రీనివాస్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు

జగ్గంపేట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జగ్గంపేటలోని పేదలు నివసించే పలు కాలనీలు, అపార్ట్‌మెంట్లలో బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. జగ్గంపేట అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రయోగాత్మకంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గ్యాస్ సిలిండర్లకు నిప్పు అంటుకున్న సమయంలో చాకచక్యంగా వాటిని ఎలా ఆర్పివేయాలో అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా మంటలు వస్తున్న సిలిండర్‌ను మహిళలతో ఆర్పివేయించారు. విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల జరిగే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో మహిళలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇళ్లలో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ప్రత్తిపాడు అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ ఎంజీ రత్నరాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక అపార్ట్‌మెంట్లలో ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ రత్నరాజు మాట్లాడుతూ వంట గదిలో అన్ని వైపుల నుంచి వెలుతురు, గాలి వచ్చేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పాడైపోయిన గ్యాస్ ట్యూబులను వాడరాదని, ఐఎస్ఐ మార్కు ఉన్న ట్యూబులనే ఉపయోగించాలన్నారు. వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వద్ద ఆఫ్ చేయాలన్నారు. వంట గదిలో డీజిల్, పెట్రోలు, అదనపు గ్యాస్ సిలెండర్లను ఉంచకూడదని చెప్పారు. దుస్తులకు నిప్పు అంటుకున్నప్పుడు కంగారు పడి ఏమాత్రం పరుగెత్తకూడదని, నేలపై పడుకుని దొర్లాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్లు కేఎస్ఎన్ మూర్తి, పి.సూర్యనారాయణ, టి.దుర్గాప్రసాద్, కె.వేణు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో మంటలను ఆర్పే విధానాన్ని చూపుతున్న ఫైర్ సిబ్బంది



తుని ఆర్టీసీ డిపోలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి మృతి



చెదల చిన్నకుమారెడ్డి (ఫైల్)

గోకవరం: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి చెదల చిన్నకుమార్‌రెడ్డి (54) బుధవారం మృతి చెందారు. సుమారు 25 సంవత్సరాల నుంచి ఆయన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పని చేసే ఆయన కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్‌కు చికిత్స నిమిత్తం తరలించగా బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన భార్య రమణ కుమారి సైతం కార్యదర్శిగా పని చేస్తున్నారు. డాక్టర్ చదివిన కుమార్తె ఉంది. ఆయన మృతికి ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎంపీడీఓ గోవిందుతో పాటు తోటి కార్యదర్శులు సంతాపం తెలిపారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఏలేశ్వరం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, సారా రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా (నవోదయం-2) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత డ్రగ్స్, సారా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం అవుతాయన్నారు. యువత చెడువ్యసనాలకు బానిసలైతే ఉజ్వల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను సన్మార్గంలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సీఐ దుర్గాప్రసాద్, ఎంపీడీఓ సూర్యనారాయణ, వైస్‌ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మీదేవి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో ఆరోగ్యవంతమైన దిగుబడులు

రౌతులపూడి: ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా మంచి పోషక విలువలు, ప్రోటీన్లు అందించే ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని ఏఓ ఈశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని గిడజాంలో రైతులకు బుధవారం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ డి.వరలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఆవుపేడ, మూత్రం, పచ్చిరొట్ట వంటి వాటితో స్వయంగా తయారు చేసే ఎరువులు, క్రిమిసంహారక మందులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రకృతి సాగుతో రైతులు మంచి లాభాలను ఆర్జించడమే కాకుండా ప్రజలందరికీ ఆరోగ్యవంతమైన పంటలను అందించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులను సత్కరించారు. అనంతరం రైతులతో కలసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ పరంజ్యోతి, గ్రామ పెద్దలు పందుల తాతారావు, తంటపురెడ్డి వెంకటరమణ, తంటపురెడ్డి అప్పారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

జగ్గంపేట/గండేపల్లి: మండలంలోని కాట్రావులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ఐసీడీఎస్ సీడీపీఓ పూర్ణిమ ముఖ్య అతిథిగా పాల్గొని పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు చిరుధాన్యాలు, మునగాకు, మునగాకు పొడి, కరివేపాకు తినే ఆహారంలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు.

గిరినాగు హతం



జగ్గంపేట: మండలంలోని నరేంద్రపట్నంలో బుధవారం గిరినాగు రైతులను భయభ్రాంతులకు గురి చేసింది. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో సుమారు పది అడుగులు గిరినాగు కనిపించింది. సదరు రైతు విషయాన్ని గుర్తించి తోటి రైతులకు తెలపగా వారిపై బుసలు కొట్టింది. దీంతో వారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో చుట్టు పక్కల రైతులు గిరినాగును చంపారు. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడకు చేరుకుని గిరినాగుని చూశారు.

దంత సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఉమామహేశ్వరావు

రౌతులపూడి: ప్రతిఒక్కరూ దంతాల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని రౌతులపూడి సీహెచ్‌సీ దంత వైద్యులు డాక్టర్ ఉమామహేశ్వరరావు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం దంత సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. చిగుళ్లు ఎంత ఆరోగ్యంగా ఉంటే దంతాలు అంత ఆరోగ్యంగా ఉంటాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకపోతే నోటి దుర్వాసనతో పాటు దంతాలు పాడవుతాయని తెలిపారు. దంతాల పుచ్చును ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం కె.రాంబాబు, ఉపాధ్యాయులు పి.అచ్చిరాజు, ఆరోగ్య మిత్ర పైల శ్రీను పాల్గొన్నారు.